నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ  సంపుటి: 11  సంచిక: 454  ఆదివారం, ఆగస్టు 25, 2024  పేజీలు - 4  వెల : 3/-




# కల్లు.. గొల్లు!

## కాటేస్తున్న కల్తీకల్లు!

సహజసిద్ధమైన తాటి, ఈత చెట్ల నుంచి తీసే స్వచ్ఛమైన కల్లుకు బదులుగా నిషేధిత మత్తు పదార్థాలతో తయారు చేసిన కల్తీ కల్లు కష్టజీవులను కాటేస్తోంది, ఏళ్ల తరబడి కృత్రిమ కల్లు తాగుతున్న వారంతా ఎముకలు గూడులా, జీవచ్ఛవంలా తయారవుతున్నారు. క్లోరోఫాం, అల్ఫాజోలం.. డైజోఫాం.. ఇప్పుడు జిల్లాలో చాలమందిని వణికిస్తున్న డ్రగ్ ఇది.. మామూలు మనుషులను కూడా సైకోలుగా మార్చే శక్తి దీనికుంది. ఇప్పుడు వందలాది కుటుంబాలకు శాపంగా మారింది. మనుషులను నిద్రపుచ్చడానికి పనికి వచ్చే ఈ కల్తీకల్లు ఇప్పుడు ఎన్నో జీవితాలను నాశనం చేస్తోంది. కృత్రిమ కల్లు తయారు చేస్తూ అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్న మాఫియాల పాపం ఇది. మోతాదుకు మించి కల్లులో కలపడం వల్ల ఆ కల్లుకు అలవాడు పడిన వారు పూర్తిగా బానిసలైపోతున్నారు. ఇటీవల జిల్లాలో జరిగిన ఘటనలే ఇందుకు సాక్ష్యం.

- మూడేళ్ల కిందట ఎర్రవల్లి, మమ్మదాన్‌పల్లి, నారాయణపూర్ గ్రామాల్లో 200 మందికి పైగా అస్వస్థత
- తాజాగా పీరంపల్లిలో కల్తీ కల్లు పంజా
- ఒకరు మృతి, నలుగురికి కిడ్నీలపై ప్రభావం..
- ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులు
- జిల్లాలో అనుమతులు లేని కల్లు దుకాణాలేఎక్కువ
- గ్రామాల్లో విచ్చలవిడిగా విక్రయాలు...
- కోట్లల్లో కల్లు వ్యాపారం..
- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు



సహజసిద్ధమైన తాటి, ఈత చెట్ల నుంచి తీసే స్వచ్ఛమైన కల్లుకు బదులుగా నిషేధిత మత్తు పదార్థాలతో తయారు చేసిన కల్తీ కల్లు కష్టజీవులను కాటేస్తోంది, ఏళ్ల తరబడి కృత్రిమ కల్లు తాగుతున్న వారంతా ఎముకలు గూడులా, జీవచ్ఛవంలా తయారవుతున్నారు. క్లోరోఫాం, అల్ఫాజోలం.. డైజోఫాం.. ఇప్పుడు జిల్లాలో చాలమందిని వణికిస్తున్న డ్రగ్ ఇది.. మామూలు మనుషులను కూడా సైకోలుగా మార్చే శక్తి దీనికుంది. ఇప్పుడు వందలాది కుటుంబాలకు శాపంగా మారింది.

# ఫార్మాసిటీ రద్దుపై చిత్తశుద్ధి కరువు

- భూములు మావి.. కంపెనీలు కందుకూరు మండలానికా?
- ఫార్మాసిటీ రద్దు కాదు : బీఆర్ఎస్
- రైతులకు హక్కులు కల్పించాలి : శ్రీకాంత్‌నాయక్, కుర్మిద్ద తండా
- ఫార్మాసిటీని రద్దుచేయాలి : మహిపాల్‌రెడ్డి, నానకనగర్




## వచ్చేస్తున్నది.. దేశపు తొలి వందేభారత్ స్లీపర్ పట్టాలెక్కేది



వందేభారత్ సిరీస్‌లో రైళ్లు ఇప్పటికే సూపర్ సక్సెస్ అయ్యాయి. ఈ క్రమంలోనూ మూడో విడతలో స్లీపర్ కోచ్‌లతో కూడిన రైలు పట్టాలెక్కేందుకు సర్వం సిద్ధమైంది. 2019లో తొలిసారి వందేభారత్ చైర్ కార్ ట్రైన్‌ను ప్రారంభించారు. అనంతరం గుజరాత్‌లో వందే మెట్రో కూడా సిద్ధమవుతున్నది. ఈ క్రమంలో ఇప్పుడు స్లీపర్ కోచ్‌లపై రైల్వే శాఖ దృష్టిసారించింది.

# పదవుల కసరత్తు కొలిక్కి!

- రెండు మూడు రోజుల్లో పీసీసీ అధ్యక్షుడి పేరు ఖరారు.
- అద్లూరి లక్ష్మణ్, మహేశ్ గౌడ్, బలరాంనాయక్లలో ఒకరికి ఛాన్స్
- పీసీసీ అయ్యాక.. మంత్రివర్గ విస్తరణపైనా నిర్ణయం
- దిల్లీ పెద్దలతో రేవంత్, భట్టి, ఉత్తమ్ సమాలోచనలు



దిల్లీ: పీసీసీ నూతన అధ్యక్షుడి నియామకం, రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై కసరత్తును కొలిక్కి తెచ్చేందుకు కాంగ్రెస్ అధిష్టానం ప్రయత్నిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర నాయకత్వం శుక్రవారం ఢిల్లీలో పార్టీ పెద్దలతో సమాలోచనలు జరిపింది. మధ్యాహ్నం ఇక్కడి ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోకసభలో ప్రతిపక్ష నేత రాహుల్గాంధీ, పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి దీపా దాసమున్షీలతో సీఎం రేవంత్రెడ్డి, ఉపముఖ్యమంత్రి ముల్లు భట్టి విక్రమార్క మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి సుమారు గంటకుపైగా సమావేశమై చర్చించారు.

## ప్రభుత్వ వ్యవస్థకు దూరంగా 90 శాతం దేశ జనాభా



కులగణనపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి గళం విప్పారు. దేశ జనాభాలో 90 శాతం మంది ఇప్పటికీ వ్యవస్థకు దూరంగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి తగిన స్థాయిలో భాగస్వామ్యం లభించాలంటే కులగణన తప్పనిసరని అన్నారు. దేశంలోని పారిశ్రామికవేత్తల్లో ఎస్‌సీ, ఎస్‌టీ, గిరిజన కమ్యూనిటీలకు ప్రాతినిధ్యం కొరవడిందని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో శనివారం జరిగిన 'సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్'లో రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ, ప్రభుత్వ పాలనా వ్యవస్థకు దూరంగా ఉండిపోయిన 90 శాతం మంది ప్రజలకు తగిన నైపుణ్యం, ప్రతిభ ఉన్నప్పటికీ వారికి పాలనా వ్యవస్థలో భాగస్వాములయ్యే అవకాశం రావడం లేదన్నారు. అందువల్లే తాము కులగణన చేపట్టాలని బలంగా చెబుతున్నామని తెలిపారు.

## తప్పంతా కేటీఆర్ దే



తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో ఆగస్టు 24: మున్సిపల్ మంత్రిగా పదేళ్ల పాటు చేసిన పాపాల ప్రతిఫలమే ఈరోజు హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో వెలుగు చూస్తున్న అక్రమ కట్టడాలని బీజేపీ ఎంపీ రఘునందన రావు పేర్కొన్నారు. ఎన్ కన్వెన్షన్ కూలగొట్టాలని హైకోర్టు 2014లో ఉత్తర్వుల ఇచ్చునా మున్సిపల్ మంత్రిగా ఉన్న కేటీఆర్ పట్టించుకోలేదన్నారు. శనివారం ఆయన హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు. నగరంలో ఎన్నిచెరువులు దురాక్రమణకు గురయ్యాయో కేటీఆర్ కు తెలుసునన్నారు. అయినా పట్టించుకోకుండా అక్రమార్కుల కొమ్ముకాశారన్నారు.

# గంజాయిపై ఉక్కుపాదం

- నిరంతర నిఘా.. పట్టుబడితే వెంటనే అరెస్టు
- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై దృష్టి
- వినాయక చవితి ఉత్సవాలకు పక్కా ప్రణాళిక
- వ్యాపార కూడళ్లలో సీసీ కెమెరాలతో పర్యవేక్షణ
- జిల్లా నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ గంగాధరరావు



మచిలీపట్నం, ఆగస్టు 24 : జిల్లాలో గంజాయి విక్రయాలపై నిరంతర నిఘా ఉంచి, ఉక్కుపాదం మోపుతామని ఎస్పీ ఆర్.గంగాధరరావు స్పష్టం చేశారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో శనివారం నేర సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి రవాణా చేస్తున్న, విక్రయాలు జరుపుతున్న వారిపై పటిష్ట నిఘా ఉంచుతామన్నారు. ఎక్కడి నుంచి సరుకు తెస్తున్నారు, ఎలా తరలిస్తున్నారు, విక్రయాలు ఎలా చేస్తున్నారు తదితర అంశాలపై పూర్తిస్థాయి నిఘా ఉంచుతామన్నారు. గంజాయి విక్రయాలు జరుపుతున్న వారిని ఉపేక్షించకుండా వెంటనే అరెస్టు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసు అధికారులు వారి పరిధిలో జరిగే ప్రతి అంశాన్నీ నిశితంగా పరిశీలించాలని సూచించారు.

# నిజాయితీ చాటుకున్న కానిస్టేబుల్.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో సెల్ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి తిరిగి అందించి నా కానిస్టేబుల్ మహేందర్ నిజాయితీ చాటుకున్నారు. సంగారెడ్డి రూరల్ కానిస్టేబుల్ హెూంగార్డుగా లక్ష్మణ్ నిజాయితీని చాటుకున్నారు. 23వ తేదీన రాత్రి నైట్ డ్యూటీ నిర్వహిస్తున్న కానిస్టేబుల్ హెూంగార్డుకు రూ. 70 వేల విలువగల సెల్ఫోన్ దొరికింది. ఈ యొక్క సెల్ ఫోను సదాశివపేట మండలం ఆరూర్ కు చెందిన మనోజ్ కుమార్ అనే వ్యక్తిగా గుర్తించారు. గుర్తించిన వెంటనే ఆ యొక్క మనోజ్ కుమార్ ను పిలిపించి సంగారెడ్డి లోని పోతిరెడ్డిపల్లి చౌరస్తా పోలీస్ స్టేషన్లో సెల్ఫోను అతనిది అని గుర్తించి సెల్ఫోన్ ను అందించారు. నేటి సమాజంలో ఇంత నిజాయితీ చాటుకున్నటువంటి కానిస్టేబుల్ కు సెల్ ఫోను ఇచ్చినటువంటి తీసుకున్నటువంటి ఆరూరుకు చెందిన మనోజ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. నేటి సమాజంలో 70000 విలువగల సెల్ఫోను దొరికిన గాని మనిషిని దొరకబట్టి ఆయన ఫోను ఆయనకు ఇవ్వడం నిజాయితీకి మానవత్వానికి గుర్తింపుగా సంగారెడ్డి పట్టణ పోలీసులకు గౌరవం ఉంటుందని ఆయన తెలిపారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం ఓన్నపురం కిట్టు



వాస్తవ తెలంగాణ న్యూస్లి పుల్కల్ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను నెరవేర్చడమే తమ పార్టీ ద్యేయమని కాంగ్రెస్ పార్టీ జూనియర్ నాయకుడు ఓనాపురం కిటు అన్నారు. శుక్రవారం నాడు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధి ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు రైతులకు ఇచ్చిన రుణమాఫీని విడతల వారీగా ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని తమ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందన్నారు రైతు సంక్షేమమే ద్వేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు అంతేకాకుండా అతి త్వరలో గృహలక్ష్మి పథకాన్ని కూడా అమలు చేసేందుకు తమ రాష్ట్ర ప్రభుత్వం అతి త్వరలోనే ఆ పథకాన్ని అమలు చేసేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధమయ్యాయన్నారు కావున ప్రజలు ఎలాంటి అపోహాలకు గురికా వద్దన్నారు కావున తమ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే తమ కాంగ్రెస్ ప్రభుత్వ ంలక్ష్యమని ఆయన అన్నారు తమ ప్రభుత్వం చేస్తున్న పలు రకాల సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక కొందరు దుష్టశక్తులు తమ పార్టీపై అభండరాలు మోపడం సరికాదన్నారు గతంలో పాలించిన పాలకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసమే పని చేశారన్నారు. ఇకముందు అలా కాకుండా అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు తమ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి అయిన దామోదర్ రాజనర్సింహ తమ సొంత మండలమైన పుల్కల్ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాల నే ఉద్దేశంతో పుల్కల్ ఉమ్మడి మండలానికి ఆయా పనుల నిమిత్తం వేల కోట్ల నిధులను మంజూరు చేయడమే కాకుండా వాటికి సంబంధించిన పనులను అతి త్వరలోనే శంకుస్థాపనలు చేస్తారన్నారు కావున ప్రజలు ఎలాంటి అపోహాలకు గురికా వద్దన్నారు.

# అనుమతులు లేకుండా జనావాసాల నడుమ భారీ షెడ్డు నిర్మాణాలు

-కూల్చివేసిన మళ్లీ యధావిదంగా కొనసాగుతున్న నిర్మాణాలు
-నోటీసులతో సరిపెడుతున్న జిహెచ్ఎంసి అధికారులు..
-జిహెచ్ఎంసి ఆదాయానికి భారీగా గండి
-ఎన్ఫోర్స్మెంట్ మాటున వసూళ్ల ధాగా



కుత్బుల్లాపూర్, ఆగస్టు 23 (వాస్తవ తెలంగాణ న్యూస్ దుర్గారావు)బీ కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని 132 జీడిమెట్ల డివిజన్ బీరప్ప నగర్ లో గత సంవత్సరం అనుమతులు లేకుండా నిర్మించిన భారీ షెడ్ నిర్మాణాన్ని జిహెచ్ఎంసి అధికారులు అడ్డుకొని కూల్చివేశారు. అయితే యధాతథంగా గత రెండు, మూడు నెలల నుండి అధికారుల కళ్ళు కప్పి మళ్లీ కొంచెం కొంచెంగా షెడ్డు నిర్మాణం పూర్తి చేసేందుకు యజమాని పూనుకున్నాడు. అయితే ఇది గమనించిన స్థానిక కాలనీవాసులు అధికారులకు ముడుపులు ముట్టజెప్పి నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నాడేమోనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గత మూడు నెలల నుండి షెడ్డు నిర్మాణ పనులు చేపడుతున్న అధికారులు అటు కన్నెత్తి చూడకపోవడం అధికారుల పనితీరుపై సర్వత్ర విమర్శలు వెలువడుతున్నాయి. అయితే ఇది ఇలా ఉండగా 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని పైప్ లైన్ రోడ్డు మయూరి బార్ వెనకాల దాదాపు 1000 గజాలలో ఎటువంటి అనుమతులు తీసుకోకుండానే భారీ షెడ్ నిర్మాణాన్ని చేపట్టారు కొందరు అక్రమార్కులు. అయితే ఈ నిర్మాణ పనులు జరుగుతుండగా కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ నరసింహ, అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ సంబంధిత అధికారులతో కలిసి విధి నిర్వహణలో భాగంగా అటువైపు వెళుతూ షెడ్ నిర్మాణాన్ని ప్రత్యక్షంగా చూసినప్పటికీ వాటిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం స్థానిక ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అక్రమ నిర్మాణాలను అడ్డుకొని జిహెచ్ఎంసి ఆదాయాన్ని కాపాడాల్సిన అధికారులు, అక్రమ నిర్మాణాలను అడ్డుకోకపోవడం ఏంటని అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల అక్రమ షెడ్డు నిర్మాణాలకు నోటీసులు మాత్రమే ఇచ్చి అందిన కాడికి దోచుకుంటున్నారని అధికారులపై విమర్శలు గుప్పుమంటున్నాయి. అధికారుల పనితీరుపై వెలువడుతున్న విమర్శలకు చెక్ పెట్టాలంటే అక్రమ షెడ్డు నిర్మాణాలను అడ్డుకొని జిహెచ్ఎంసి ఆదాయాన్ని కాపాడాలనిఅధికారులనుకోరుకుంటున్నారు.ఎన్ఫోర్స్మెంట్ మాటిన చాటున వసూళ్ల దాగఎలాంటి నిర్మాణదారులైన చట్టప్రకారం అనుమతులు పొందిన తర్వాతే నిర్మాణాలు చేపట్టాలి. అందుకు వారు ఎలాంటి అనుమతులు అతిక్రమించిన నేరుగా ఎన్ఫోర్స్మెంట్ టీం రంగంలోకి దిగి అక్రమ నిర్మాణం అని తేలితే ఆ నిర్మాణాన్ని కూల్చివేసే బాధ్యత ప్రభుత్వం ఎన్ఫోర్స్మెంట్ టీంకు పూర్తి స్వేచ్ఛనిచ్చింది. ఇదే సాకుగా చెబుతూ ప్రస్తుతం టౌన్ ప్లానింగ్ విభాగంలో వారి వసూళ్లకు కట్టలు తెచ్చేలా రెక్కలు రెక్కలు వచ్చాయని కుత్బుల్లాపూర్ లో అక్రమ నిర్మాణాలను ప్రత్యక్షంగా చూసిన స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. ఇది టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీపి స్థాయి నుండి చైన్మాన్ వరకు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందనంగా వారి వసూళ్లు సాగుతున్నాయని బహిర్గతంగా విమర్శలు లేకపోలేదు. నిర్మాణాలు జరగాలంటే మా చేతులు తడపాల్సిందే. లేకుంటే నోటీసులు ఇస్తామంటూ చాప కింది నీరులా ఓవైపు బెదిరింపులకు గురి చేస్తూనే మరోవైపు తమ డ్యూటీ తాము చేస్తున్నామంటూ చెప్పుకొస్తున్నారు. కుదిరితే బేరం లేదంటే నోటీసులు అంటూ నిర్మాణాదారులను బెదిరించి మరి వసూళ్లు చేస్తూ నిబంధనలను అధిక్రమించి టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొడుతున్నారని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా విమర్శలు వెలువడుతున్నాయి. వీటన్నిటికీ చెక్ పెట్టాలంటే జిహెచ్ఎంసి సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై వెంటనే ఉక్కు పాదం మోపి జిహెచ్ఎంసి ఆదాయాన్ని కాపాడాలని ఆశిస్తున్నారు. 1.) 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని బీరప్ప నగర్ లో గతంలో కూల్చివేతలు చేపట్టిన చోటే మళ్లీ అక్రమ షెడ్డు నిర్మాణం2.) మయూరి బార్ వెనకాల దాదాపు 1000 గజాలలో అక్రమ షెడ్డు నిర్మాణం



## చేగుంట బ్రిలియెంట్ ప్రైవేట్ పాఠశాలలో,అడ్వాన్స్ గా కృష్ణఅష్టమి.ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో



చేగుంట,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:చేగుంట మండల్ పట్టణ కేంద్రంలో,ఈరోజు బ్రిలియంట్ స్కూల్లో, ముందస్తు శ్రీ కృష్ణ జ్మాష్టమి వేడుకలు ,కరస్పాండెంట్/ప్రిన్సిపాల్ డి.కృష్ణకుమార్ ,ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించి చిన్నారులతో,కృష్ణుడు గోపికల,వేషాలతో రంగ రంగ వైభవంగా,ఆటపాట కోలాటాలతో,ఉత్తేజపరిచారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ సురేష్ అండ్ ,అరిఫ్ , పేరెంట్స్ ,మరియు పాఠశాలఉపాధ్యాయులు ,ఉపాధ్యాయురాలు,విద్యార్థులు ,విద్యార్థురాలు..పాల్గొనడం జరిగింది.

## పెద్ద గుండవెల్లిలోఎల్లమ్మ ప్రత్యేక పూజలు చేసిన కత్తి కార్తీక గౌడ్





వాస్తవ తెలంగాణ సిద్దిపేట జిల్లా బ్యూరో:సిద్దిపేట దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సందర్శించి అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని దుబ్బాక నియోజకవర్గం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని,పాడి పంటలతో ప్రతి ఇంట సంతోషంతో ఉండాలని అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ ఈ కార్యక్రమంలో ఎల్లమ్మ దేవాలయం చైర్మన్ తాళ్ళ మల్ల రెడ్డి,పూజారి యాడారం నాగరాజు,లత,ఏఎంసీ మాజీ డైరెక్టర్ సంజీవరెడ్డి,మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, జర్నలిస్ట్ యాడారం భాస్కర్ గౌడ్,పంజా మల్లేశం,ఇందురు భాస్కర్,కొండ యాదగిరి,గౌటి రవి, పరికి బాలా గౌడ్, జడల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏరువాక శాస్త్రవేత్తలు పంట పొలాల పరిశీలన వాస్తవ తెలంగాణ న్యూస్..



ఉమ్మడి పుల్కల్ మండల పరిధిలోని చౌటకూర్ మరియు ఈసోజిపేట క్షేత్ర సందర్శన వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జనార్ధన్ గారి వ్యవసాయ క్షేత్రంలో వరి పంట ను పరిశీలించి కాండంతోల్చే పురుగు మరియు ఆకుముడత పురుగులను గమనించడం జరిగింది. దీని నివారణకు క్రోరా న్ ప్రనిలీ ఫ్యాన్ 0.3 మిల్లీలీటర్లు నీటికి కలిపి పిచికారి చేయాలని అదేవిధంగా గట్లపై గడ్డి జాతి మొక్కలు లేకుండా చేయాలని తద్వారా గ్గి తెగులు సక్రమించకుండా ఉంటుందని తెలియజేయడం జరిగింది అదేవిధంగా జాఫర్ గారి ప్రతి క్షేత్రంలో రసం పీల్చే పురుగులను అనగా పచ్చ దోమ తెల్ల దోమ పెనుబంక తామర పురుగు లను గమనించడం జరిగింది .దీని నివారణకు విప్రో నిల్ రెండు మిల్లీలీటర్లు నీటిని కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు. అదేవిధంగా గుడ్డు తెగులు నల్లి ద్వారా వ్యాప్తి చెందుతుందని దీని నివారణ కు స్పైరో మెస్సి పెన్ వన్ లీటర్ నీటిని కలిపి పిచికారి చేయాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు రాహుల్ విశ్వకర్మ సరిత గారు .తోర్నాల వ్యవసాయ పరిశోధన స్థానం నుండి శ్రీ జయ .మరియు డి శ్వేత శాస్త్రవేత్తలు శ్రీకాంత్ మరియు రవేసు ఇసోజి పేట విద్యార్థులు చౌటకూర్ విద్యార్థులు చౌటకుర్ వ్యవసాయ అధికారి ప్రవీణ గారు పాల్గొన్నారు

# ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన వేడుకలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. సంగారెడ్డి మండలం పసల్వాదిలోని హనుమాన్ దేవాలయం ధ్వజస్తంభ ప్రతిష్టాపన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు వేదమంత్రాలతో పూజ కార్యక్రమాలను జరిపించారు డిసిసిబి ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్ మాణిక్యం, ఆధ్వర్యంలో జరిగినటువంటి గజాస్తంభానికి ప్రత్యేక పూజ కార్యక్రమాలతో గజస్తంభ నిర్మాణానికి పూనుకున్నారని తెలిపారు. ఫసల్వాది విలేజ్ లో ప్రస్తుతం ఉన్నటువంటి గుళ్ళ కంటే హనుమాన్ దేవాలయం గజస్తంభ ప్రతిష్టాపన వేడుకలు అలాగే గుడి నీ అలంకరించినటువంటి వైస్ చైర్మన్ మాణిక్యం గారికి ఉరందరు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నిర్మల దేవి, ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. గజ స్థంభం ప్రతిష్టాపన జరిగిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఊరందరు కలిసి గజ స్థంభ వేడుకలలో పాల్గొనడం అభినందనీయమని జిల్లా వైస్ చైర్మన్ మాణిక్యం తెలిపారు.

# పనిచేయని గడ్డి మందుతో 4 ఎకరాల పంట పొలం నష్టం తొ రైతు గుబెల్ ....

-వ్యవసాయ అధికారి గంగుమల్లు నిర్లక్ష్యంతో నష్టపోతున్న రైతులు



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : పొలంలో గడ్డి నివారణ మందు కొడితే పొలం నాశనం అయ్యిందని బాధితుడు ప్రభాకర్ తనకు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ తూప్రాన్ లోని ఫర్టిలైజర్ దుకాణం ముందు నిరసన వ్యక్తం చేశారు .వెల్దుర్తి మండలం ఉప్పులింగాపూర్ గ్రామానికి చెందిన ప్రభాకర్ అనే రైతు గత నెల 29వ తేదీన తూప్రాన్ లో శ్రీ నటరాజ్ ట్రేడర్స్ లో నాలుగు ఎకరాలకు గడ్డి నివారణ మందు ఇవ్వాలని కోరగా యజమాని బసగ్రీన్ , రీబాక్ మందును 5600 రూపాయలకు గడ్డి మందు కొనుగోలు చేశానని చెప్పారు. గడ్డి మందు పొలంలో చల్లిన గడ్డి తుంగ చనిపోకపోవడం దేవుడెరుగు 4 ఎకరాల పొలం పాడైందని ఈ విషయమై షాపు యజమానికి, తూప్రాన్ మండల వ్యవసాయ అధికారి గంగుమల్లు కు ఫిర్యాదు చేయగా సరిగా రైతును పట్టించుకోకపోవడం , షాపు యజమానికి వత్తాసు పలకడం , షాపు యజమాని కంపెనీ వారిని పిలిపించాదని కంపెనీ వారు తన పొలాన్ని పరిశీలించి ఈ గడ్డి మందు తుంగకు పని చేయదని వేరే మందు చల్లాలని కంపెనీవారు చెప్పారని ప్రభాకర్ చెప్పారు వ్యాపారి ఇచ్చిన గడ్డి మందును తాను పూర్తి నమ్మకంతో చల్లితే గడ్డి చనిపోకపోవడంతో తాను తీవ్రంగా నష్టపోయాననీ తనకు నష్ట పరిహారం ఇప్పించాలని దుకాణం ముందు నిరసన వ్యక్తం చేశారు.దుకాణం ముందు కూర్చొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు దీంతో షాపు యజమాని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసుకోమని ఎవరికైనా ఫిర్యాదు చేసుకో నిష్కర్షగా సమాధానం చెప్పారు అంతేకాక నాపై దురుసుగా ప్రవర్తించారని దీంతో శ్రీ నటరాజ్ ట్రేడర్స్ యజమానిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు తూప్రాన్ లోని రైతు వేదిక వద్ద గల వ్యవసాయ శాఖ కార్యాలయం వద్దకు వెళ్లగా అక్కడ ఉన్న అధికారి తన దరఖాస్తును తీసుకోనని చెప్పారని ప్రభాకర్ చెప్పారు గడ్డి మందు వల్ల తన పొలం గడ్డి చావలేదని తనకు

# వీధి కుక్కలకు ప్రజలు భయపడుతున్నారు తస్మాత్ జాగ్రత్త.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. ఉమ్మడి సంగారెడ్డి జిల్లాలో మెదక్ జిల్లాలో కానీ వీధి కుక్కల సైరవి వారం చూసి ప్రజలు భయాబంతులకు గురవుతున్నారు. పట్టణంలోని ప్రతి గల్లీలోనూ వీధి కుక్కల సైరవి వారం ఎక్కువైందని ప్రజలు వాపోతున్నారు పట్టణ ప్రాంతాలతో పాటు పల్లెల్లోనూ భయపెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చాలామంది కుక్కల దాడులకు గురయ్యారని, పిల్లలను బయటకు పంపాలంటే భయంగా ఉందని అలాగే స్కూలుకు చిన్న పిల్లలను ఒకరిని పంపియాలంటే భయపడుతున్నారని చెబుతున్నారు. ఒక స్కూలు విద్యార్థిని వెంబడి స్కూలుకు వెళ్లాలంటే తల్లి గాని తండ్రి గాని ఇక వేరే మనుషులతో పంపించవలసిన పరిస్థితి ఏర్పడిందని వారు భయపడుతూ స్కూలుకు వెళుతున్నారని చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వీధి కుక్కలపై మున్సిపల్ అధికారులు ఏ చర్యలు చేపట్టిన సరిపోని స్థితిలో ఉన్నాయని ప్రజలు చెబుతున్నారు. మున్సిపల్ అధికారులకు అడగగా మేము పట్టుకొని టీకాలు వేసి విడిచి పెడుతున్నామని చెప్తున్నారు అయినప్పటికీ కూడా అవి మల్ల యధావిధిగా అదే కాలనీకి వచ్చి గుంపులు గుంపులుగా తిరుగుతూ పిల్లలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ప్రజల్లో భయాందోళన పోవాలంటే వీధి కుక్కలను వెంటనే తరిమివేయాలని ప్రజలు కోరుచున్నారు.

# గ్రామం బాగుండాలంటే ప్రజలందరూ సహకరించాలి కార్యదర్శి రామకృష్ణ.



వాస్తవ తెలంగాణ న్యూస్ .పుల్కల్ మండలంలోని ఇసోజిపేట గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అప్పుడే తమ గ్రామం అభివృద్ధి చెందుతుందని గ్రామపంచాయతీ కార్యదర్శి రామకృష్ణ అన్నారు .గ్రామ పంచాయతీ ఆవరణలో విద్యార్థుల చేత ప్రజలకు అర్థమయ్యే రీతిలో గ్రామస్తులకు గ్రామపంచాయతీ భవనం. గ్రామంలో ఉన్న అంగన్వాడీ. కేంద్రాలు మరియు మంచిని ట్యాంకులు. విధి దీపాలు. మురికి కాలువలు. సీసీ రోడ్లు. గ్రామంలో పర్యావరణ పరిరక్షణ ఎలా చేయాలో గ్రామ ప్రజలకు అర్థమయ్యే రీతిలో వారు వివరించారని పంచాయతీ కార్యదర్శి అన్నారు. ఎవరో వచ్చి తమ గ్రామాన్ని అభివృద్ధి చేస్తారని చూడటం కన్నా గ్రామస్తులు ఇంటికి ఒక్కరు చొప్పున వారానికి ఒక్కసారి సమయం కేటాయించి తమ గ్రామంలో నేలకొన్న సమస్యలను తావే పరిష్కరించుకునే విధంగా ఆయన గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా గ్రామంలో ప్రతి ఒక్కరూ చెట్లను నాటి పర్యావరణాన్ని పెంపొందించాలన్నారు. అప్పుడే తమ గ్రామం ఆదర్శ గ్రామంగా నిలుపుకోగలమని గ్రామస్తులు సహకరించి మన గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి కోరారు. ఈ కార్యక్రమంలో పుల్కల్ మండల వ్యవసాయ అధికారి చైతన్య .చౌటకూర్ మండల వ్యవసాయ అధికారి ప్రవీణ .అంగన్వాడీ టీచర్ గంగ. డీలర్ రవికుమార్. శేఖర్. శ్రీను. శ్రీశైలం .రాములు. నారాయణరెడ్డి .చంద్రయ్య. మెగా రెడ్డి. దర్శనం. గొల్ల వెంకటేశం. మరియు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవం




వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి:మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ విషయాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు భౌతిక శాస్త్ర విభాగాధిపతి శ్రీ ఏ సింహారెడ్డి తెలియజేశారు.ఆయన మాట్లాడుతూ, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) అధ్వర్యంలో జరిగిన చంద్రయాన్–3 ప్రయోగంలో విక్రమ్ ల్యాండర్ మరియు ప్రజ్ఞాన్ రోవర్ ను చంద్రునిపై విజయవంతంగా దింపిన రోజును గుర్తిస్తూ, భారత ప్రభుత్వము ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక దినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో, భౌతిక శాస్త్ర విభాగం నుండి ఐక్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ తిరుమలరెడ్డి, విద్యార్థులకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఆవిర్భావము, అభివృద్ధి మరియు విజయాలపై ఒక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ శరత్ రెడ్డి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన భారతదేశం అంతరిక్ష రంగంలో ప్రపంచంలోనే అత్యుత్తమ స్థానాన్ని సంపాదించేందుకు వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలియజేశారు.మన కళాశాల విద్యార్థులు కూడా భౌతిక శాస్త్రంలో మంచి ప్రావీణ్యమును సాధించి, భవిష్యత్తులో అంతరిక్ష రంగంలో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు శ్రీమతి సుధారాణి, టీఎస్ కేసి మెంటర్ శ్రీ అంజయ్య, మరియు భౌతిక శాస్త్ర విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.ఈ విధంగా, జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ద్వారా, భారత అంతరిక్ష విజయాలను గుర్తించి, యువతరాన్ని ప్రేరేపించేందుకు కళాశాల చర్యలు చేపడుతుందని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు.

## మెదక్ చరిత్రత్మక చర్చి సందర్శన

### –మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు



వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మెదక్ :శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల బిఎ చరిత్ర ప్రథమ సంవత్సరం విద్యార్థులు,ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ అనుమతితోచారిత్రక స్థలాల సందర్శనలో భాగంగా చారిత్రక మెదక్ చర్చిని గోల్ బంగ్లా ను క్షేత్ర పరిశీలనలో భాగంగా అధ్యాపకులు విద్యార్థులు సంయుక్తంగా సందర్శించినారు.వంద సంవత్సరాల చర్చి చెక్కుచెదరని అద్భుత నిర్మాణ ప్రక్రియ అడ్డం 100 అడుగులు, పొడవు 200 అడుగులు, ఎత్తు 175 అడుగులు అంటూ క్రీస్తు జననం,సిలువ, పరలోకం చేరుట మొదలగు సంఘటనలను విదేశాల నుండి తెప్పించిన రంగురాళ్లతో చిత్రించిన విధానం గురించి చర్చి పూజారి డేవిడ్ విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా మెదక్ షీ టీం బృందం ఏఎస్ఐ రుక్సానా బేగం, ప్రమీల, విజయ్ కుమార్ లు మహిళల స్వయం పరిరక్షణకై " టి సేఫ్ "యాప్ గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు గణపతి వెంకటేశ్వర్లు మల్లేశం మొదలగు వారు పాల్గొన్నారు.




## సహారా హాస్పిటల్ యజమాన్యం ఆధ్వర్యంలో మత్తు పదార్థాలను వ్యసనాలకు వ్యతిరేకంగా



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేటఉదయం ఏడు గంటల సమయంలో జిల్లా కలెక్టర్ ప్రాంగణం నుంచి సంగారెడ్డి జిల్లా కోర్టు సముదాయం వరకు సహారా హాస్పిటల్ యజమాన్యం ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు మత్తు వ్యసనాలకు వ్యతిరేకంగా డి అడిక్షన్ ర్యాలీని నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు పట్టణవాసుల పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ సిహెచ్ రూపేష్ మరియు డీఎస్పీ సత్తన్న గౌడ్ తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు మరియు డి సి ఐ సి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కూన వేణుగోపాల కృష్ణ లింగారెడ్డి సహారా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం శంకర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు నాటక ప్రదర్శన ద్వారా పోస్టర్స్ ప్రదర్శన ద్వారా నృత్య ప్రదర్శన ద్వారా డ్రగ్స్ గాంజా సిగరెట్స్ గుట్కా మద్యపానం మరియు ఇతర మత్తుపదార్థులకు బానిసలు కావద్దని ఉజ్వలమైన భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆటపాటలతోపాటు చదువు పైన దృష్టి పెట్టాలని ఉన్నతమైన గమ్యస్థానాలను చేరుకోవాలంటే ఈ యొక్క మత్తు పదార్థాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎవరైనా ఇలాంటి మత్తు పదార్థాలు అమ్మే వారి వివరాలు జిల్లా పోలీస్ శాఖకు ఇచ్చినచో వారికి తగిన ప్రోత్సాహం బహుమతి కూడా ఉంటుందని సమాచారం ఇచ్చిన వ్యక్తి విషయంలో గొ ప్యత పాటించబడుతుందని ఇంత చక్కటి కార్యక్రమం ఏర్పాటు చేసిన సహారా హాస్పిటల్స్ యాజమాన్యాన్ని మరియు సిబ్బందిని అభినందించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## కార్మికులకు నెలకు 26 వేల వేతనం ఇవ్వాలి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. సంగారెడ్డి జిల్లా మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం ఇవ్వకుండా పనిచేయుచుకుంటున్నారని వారు తెలిపారు. కనీస వేతనం నెలకు 26000 ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి యాదగిరి డిమాండ్ చేశారు. సంగారెడ్డి లోని మెడికల్ కళాశాల ఆవరణలో శనివారం కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆమెని అమలు చేయాలని కోరారు. ఎన్నిసార్లు ధర్నాలు చేసిన కనీస వేతనం 26,000 ఇవ్వని పరిస్థితుల్లో మెడికల్ కళాశాలలో పని చేస్తున్నటువంటి కార్మికులకు తప్పకుండా 20 వేతనం ఇవ్వాలని కార్యదర్శి యాదగిరి డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కార్మికులందరూ పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు




జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:జిన్నారం మండలం కొడకంచి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంబిబిఎస్ డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో శనివారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి ప్రాముఖ్యతపై విద్యార్థులకు పలు విషయాలను సూచిస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కవి మొగలి మాల, విద్యార్థులు పాల్గొన్నారు.



## 26న ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. సంగారెడ్డి పట్టణంలోని గణేష్ నగర్ లో శ్రీకృష్ణ దేవాలయంలో 26వ తేదీన శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీకృష్ణునికి అభిషేకాలు, పుష్పార్చన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. సాయంత్రం విద్యార్థుల చేత సంస్కృతిగా ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విద్యార్థులు కూడా వివిధ కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## 26న ప్రజావాణి కార్యక్రమం రద్దు కలెక్టర్ వల్లూరు క్రాంతి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఈనెల 26వ తేదీన సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ వాళ్ళు క్రాంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 26 నారు కలెక్టర్ కార్యాలయానికి ఎవరు కూడా రావద్దని ఆమె తెలిపారు. వచ్చే వారం నుంచి ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వారికి ముఖ్య గమనిక గా చెప్పడం జరుగుతున్నది కాబట్టి ఎవరు కూడా 26 నాడు సంగారెడ్డిలో జరిగేటటువంటి కార్యక్రమానికి హాజరు కావద్దని ఆమె తెలిపారు ప్రజావాణి కార్యక్రమం వచ్చేవారం నుంచి జరుగుతుందని ఆమె తెలిపారు.

## నిరుపేద కుటుంబాలకు దశ దిన కర్మ కు ఆర్థిక సహాయం చేసిన ప్రముఖ సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి .

చేగుంట,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిది:మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో , గడ్డ మీది లక్ష్మి, ఎర్ర పెద్ద లచ్చవ్వ,ఎర్ర దుర్గయ్య, వీరు మరణించిన విషయం తెలుసుకొని, చేగుంట నివాసి ప్రముఖ సంఘసేవకుడు, అయిత పరంజ్యోతి, అ ముడు కుటుంబాలకు ఒక్కరికీ ఒక క్వింటల్ బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు , తాను మాట్లాడుతూ పట్టణ కేంద్రం లో ,ప్రతి బీదవాడికి తన వంతు సహాయ సహకారాలు,అందించడానికి నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని , అందులో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి, చిట్టబోయిన వెంకటేశం, సిద్ధిరములు, వంజరి రవి,సోమ సత్యనారాయణ, కట్ట శ్రీనివాస్, అయిత రఘు రాములు తదితరులు పాలొనాారు

## నేటి యువతే రేపటి నవ సమాజ నిర్మాతలు




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆదర్శ సంగారెడ్డి వారి సహకారంతో మత్తు పదార్థాల వినియోగం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ జార్జ్ మాథ్యూ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలను వాడుతూ తమ జీవితాలను అంధకారము చేసుకుంటున్నారని యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉన్నప్పుడే తమ లక్ష్యాలను సాధించుకొని సమాజంలో సరియైన పౌరులుగా ఎదిగి నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవుతారని తెలిపినారు నేటి బాలరే రేపటి పౌరులు అనే నానుడికి అనుగుణంగా విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదివి మంచి జీవన విధానాన్ని అలవర్చుకున్నప్పుడే దేశ భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని తెలిపినారు మత్తు పదార్థాలు ఏ రూపంలో ఉన్న వాటిని వినియోగించడం నేరమని, ప్రధానంగా కొకైన్ హెరాయిన్, గంజాయి ఆల్ప్రెండజోల్ మద్యపానం ధూమపానం ఇవన్నీ కూడా యువత జీవనాన్ని అంధకారం చేస్తాయని యువత వీటికి దూరంగా ఉండాలని తెలిపినారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా హాజరైన లయన్స్ క్లబ్ జోనల్ మేనేజర్ ఎం వెంకటేశం మాట్లాడుతూ మత్తు పదార్థాలు విద్యార్థుల జీవితాలను విచ్ఛిన్నం చేస్తాయని, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండటమే కాక వాటిపై ప్రజలలో అవగాహన కల్పించవలసిన బాధ్యత యువతదేనని తెలిపినారు.అంతకుముందు మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కల్పించుటకు ఎన్ఎస్ఎస్ యూనిట్లకు చెందిన సుమారు 400 మంది వాలంటీర్లు జిల్లా స్థాయి త్రీ కే రన్ లో భాగస్వాములైనారని ఈ అవగాహన రన్ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కోర్టు వరకు జరిగిందని తెలిపినారు ఈ జిల్లాస్థాయి అవగాహన ర్యాలీలో సంగారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీ రూపేష్ ఐపీఎస్ గారు మాట్లాడుతూవిద్యార్థులు ప్రజలు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని మత్తు పదార్థాలను వినియోగించరాదని మత్తు పదార్థాలను కొన్న వినియోగించినట్టపరంగా తాముఅన్నిరకాలర్యలు తీసుకుంటామనివిద్యార్థులు తమ జీవితాలను మత్తు పదార్థాలతో అంధకారము చేసుకోరాదని తెలిపినారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, పటాన్చెరువు డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ వెంకటేశం, తారా కళాశాల అధ్యాపకులు డాక్టర్ సదయ్యకుమార్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లాస్థాయి ర్యాలీలో సహారా హాస్పిటల్ డైరెక్టర్ శంకర్ మఠం,డీఎస్పీ సత్తయ్య గారు ఇతర పోలీసు యంత్రాంగము ఇతర కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## హెచ్ఎంటి వాకో హై స్కూల్ 1999 బ్యాచ్ సిల్వర్ జుబిలీ వేడుకలు




కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:చరిత్రాత్మక హెచ్ఎంటి వాకో హై స్కూల్ 1999 బ్యాచ్ విద్యార్థులు సిల్వర్ జుబిలీ వేడుకలను శనివారం జరుపుకున్నారు, ఇది వారు పట్టా పొందిన 25 సంవత్సరాల తర్వాత జరుపుకునే ఈ ప్రత్యేక సందర్భం. 70 మంది పూర్వ విద్యార్థులు హాజరైన ఈ పునర్మిళను వాక్సన్ ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్‌లో నిర్వహించారు. ఇది హెచ్ఎంటి వాకో హై స్కూల్‌తో ఎటువంటి సంబంధం లేకపోయినా, ఈ ప్రదేశం ప్రత్యేకంగా గుర్తు చేసుకోవడానికి ఎంపిక చేయబడింది.ఈ రోజు కార్యక్రమాలు హెచ్ఎంటి వాకో హై స్కూల్ విద్యార్థులుగా ఉన్న రోజులకి గౌరవార్పణగా, సంప్రదాయ పాఠశాల అసెంబ్లీతో ప్రారంభమయ్యాయి. విద్యార్థుల జీవితాల్లో కీలక పాత్ర పోషించిన 20 మందికి పైగా పూర్వ గురువులు ఈ వేడుకకు హాజరయ్యారు, ఈ సందర్భాన్ని మరింత ప్రత్యేకంగా మార్చారు. పూర్వ విద్యార్థులు తమ పూర్వోపాధ్యాయులతో మళ్లీ కలుసుకుని, తమ పాఠశాల జ్ఞాపకాలను తిరిగి గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.తరువాత, విద్యార్థులు తమ పూర్వోపాధ్యాయులను సత్కరించి, పాఠశాల రోజులలో పొందిన విలువైన మార్గదర్శకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్క విద్యార్థి మరియు టీచర్ కు గ్రూప్ ఫోటో మెమోంటోను అందజేశారు. సాయంత్రం టీ మరియు అల్పాహార కార్యక్రమం జరగగా, పూర్వ విద్యార్థులు మరియు గురువులు పాత స్నేహాలను పునరుద్ధరించుకుంటూ, తమ హెచ్ఎంటి వాకో హై స్కూల్ కాలాన్ని గుర్తు చేసుకున్నారు.సిల్వర్ జుబిలీ వేడుకలు విజయవంతంగా ముగిశాయి, ఈ పాఠశాలలో ఉన్న సమయంలో ఏర్పడిన బంధాలు మరియు విద్యార్థుల జీవితాలపై దీర్ఘకాలంగా ప్రభావం చూపిన సాంఘిక విలువలను ఆవిష్కరించాయి.

## విద్యార్థులు యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి ఎస్పీ రూపేష్.



సంగారెడ్డి వాస్తవతెలంగాణ న్యూస్ ప్రతినిధి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్పి రూపేష్ తెలిపారు. చేయి–చేయి కలుపుదాం. డ్రగ్స్ మత్తు పదార్థాలను నిర్మూలిద్దాం అనే నినాదం తో సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కోర్టు వరకు త్రీ కే రన్ శనివారం ఉదయం నిర్వహించారు. ఎస్పీ చెన్నూరు రూపేష్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని చదవాలని సూచించారు. లక్ష్యం అంటే నాకు ఇన్ని మార్పులు వచ్చినాయి పదవ తరగతిలో తక్కువ మార్కులు వచ్చినయి ఇంటర్మీడియట్ లో ఎక్కువ మార్కులు వచ్చినయ్ డిగ్రీలో తక్కువ వచ్చినయి అనే వ్యత్యాసం లేకుండా. మనం ఏం చేస్తున్నాం మన స్తోమత ఏంటి మనం చదవగలమా లేమా అనే ఆలోచన చేసుకుని ముందుకు నడవాలని ఆయన సూచించారు. 25 సంవత్సరాల లోపు విద్యార్థులు ముందుకు పోయే వివచనంలో ఉండాలి కానీ విద్యార్థులకు ఉన్నటువంటి స్నేహితులు గాని ఇతరులు గాని బంధువులు గాని పైకి ఎదగాలని చూడాలి గాని కిందికి పోయే స్థాయికి పోవద్దు. అలాంటప్పుడు విద్యార్థులు మత్తు పదార్థాలకు స్మోకింగ్ గుడ్ కలవంటి డ్రగ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని ఆయన తెలిపారు. చదివే లక్ష్యంగా గురిపెట్టుకొని సాగాలని వారు వీరు అనే మాటలను నమ్మకుండా తమ లక్ష్యం ఒక గోల్ మేము ఏమి కావాలి ఏమి చేయాలని తపనతో ముందుకు సాయి నడిచినప్పుడే విజయం పతంలో విద్యార్థి దశ నుండి మొదలవుతుందని ఆయన తెలిపారు. దోస్తులు వచ్చి అక్కడ వెళ్దాం ఇక్కడ వెళ్దాం మద్యం సిగరెట్లు వంటి జ్ఞాపకాలు చేస్తుంటారు కానీ వాటికి దూరంగా ఉండాలి రాత్రి ఎన్ని గంటల వరకు పని ముగించుకొని ఇంటి దగ్గర ఉండి చదువుకోవాలి, లేదా ఎనిమిది దాటిందంటే చదువుకి పని మీదనే బయటకు వెళ్లాలి గాని ఇతర పనులకు బయటకు వెళ్లరాదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు యువకులు ఉద్యోగస్తులు ఎక్కువ పాల్గొన్నారు.

# కల్లు... గొల్లు!

ణికిస్తున్న డ్రగ్ ఇది.. మామూలు మనుషులను కూడా సైకోలుగా మార్చే శక్తి దీనికుంది. ఇప్పుడు వందలాది కుటుంబాలకు శాపంగా మారింది

. మనుషులను నిద్రపుచ్చడానికి పనికి వచ్చే ఈ కల్తీకల్లు ఇప్పుడు ఎన్నో జీవితాలను నాశనం చేస్తోంది. కృత్రిమ కల్లు తయారు చేస్తూ అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్న మాఫియాల పాపం ఇది. మోతాదుకు మించి కల్లులో కలపడం వల్ల ఆ కల్లుకు అలవాడు పడిన వారు పూర్తిగా బానిసలైపోతున్నారు. ఇటీవల జిల్లాలో జరిగిన ఘటనలే ఇందుకు సాక్ష్యం. వికారాబాద్, ఆగస్టు 24 : ప్రజల శారీరక శ్రమను తీర్చాల్సిన కల్లు కలుషితమై ప్రజల ప్రాణాలను హరిస్తోంది. అంతే కాకుండా శరీరంలోని అవయవాలను దెబ్బ తీస్తూ లోలోపల కోలుకోలేని విధంగా దెబ్బతీస్తోంది. కూలీనాలి చేసుకుని కుటుంబం వెళ్లదీసుకునే పేదలు ఆసుపత్రుల పాలయ్యేలా చేసి ఆర్థికంగా మరింత చితికిపోయేలా చేస్తోంది. ఇందుకు కల్లు వ్యాపారుల అత్యాశ ఒక కారణమైతే... మరోవైపు కాసులకు అలవాటు పడ్డ ఎక్సైజ్ శాఖ మరో కారణం. వికారాబాద్ మండల పరిధిలో గతంలో ఎర్రవల్లి, నారాయణపూర్, నవాబుపేట పరిధిలోని మమ్మదాన్‌పల్లి, చిట్టిగిద్ద తదితర గ్రామాల్లో కల్తీ కల్లు బారిన పడి ఎంతో ఆసుపత్రుల పాలయ్యారు. తాజాగా వికారాబాద్ మండలం పీరంపల్లి గ్రామంలో కల్తీ కల్లు తాగి పలువురు ఆసుపత్రుల పాలైన విషయం ఆ గ్రామస్తులను భయాందోళనకు గురి చేస్తోంది. కలుషిత కల్లు తాగి దుర్గయ్య అనే వ్యక్తి మృతి చెందగా, మరో నలుగురి కిడ్నీలపై తీవ్ర ప్రభావం చూపింది. అంతేకాకుండా ఎంతో మంది ఆసుపత్రుల పాలయ్యారు.

### కొన్నింటికే అనుమతులు...

వికారాబాద్ జిల్లా పరిధిలో టీఎఫ్‌టీలు 341 , టీసీఎస్‌లు 57 ఉండగా, 2246 మంది లైసెన్స్ హోల్డర్లు ఉన్నారు. కాగా, జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా కల్లు దుకాణాలు కొనసాగుతున్నాయి. ఒక గ్రామంలో ఒకటి లేదా రెండు కల్లు దుకాణాలకు అనుమతులు ఉండగా అనుమతులు లేకుండా మరికొన్ని కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో పుట్టుక నుంచి చావు వరకు అనేక సందర్భాల్లో గ్రామీణ ప్రాంతాల్లో కల్లు భాగంగా మారింది. పేదల బలహీనతను ఆసరాగా చేసుకున్న కల్లు వ్యాపారులు తమ ఇష్టానుసారంగా కల్లు దుకాణాలు తెరిపిస్తున్నారు. విచ్చలవిడిగా కల్లు విక్రయాలు జరిగేలా చేస్తున్నారు. జిల్లాలో సుమారు 400 వరకు కల్లు దుకాణాలు అనుమతులు లేకుండానే కొనసాగుతున్నాయంటే ఎక్సైజ్ శాఖ పనితీరు ఏ విధంగా ఉందనేది స్పష్టమవుతోంది.

### కోట్ల వ్యాపారానికి.. ఎక్సైజ్ అధికారుల గులాంగిరి

జిల్లాలో కల్లు వ్యాపారం వ్యాపారులకు కాసులు కురిపిస్తోంది. అయితే టీఎఫ్‌టీ పరిధి అయినా, టీసీఎస్ పరిధి అయినా ఎక్కడ ఉండే కల్లు అక్కడే విక్రయించాలనేది నిబంధన. అయితే జిల్లాలో ఒక ప్రాంతంలోని కల్లును అక్కడే విక్రయించిన సందర్భాలు లేవు. కల్లు డిపోలు ఏర్పాటు చేసి ఆయా గ్రామాలకు రోడ్డుమార్గం ద్వారా కల్లు తరలిస్తున్నారు. మూడేళ్ల కిందట నవాబుపేట చిట్టిగిద్ద వద్ద ఉన్న డిపో నుంచి సరఫరా చేసిన కల్లు వల్లనే పరిసరాల్లోని పలు గ్రామాల ప్రజలు అవస్థలు పడ్డారు. తాజాగా పీరంపల్లిలో కల్తీ కల్లు తాగి 60 మంది వరకు అస్వస్థతకు గురైన సంఘటన తెలిసిందే. ఆ గ్రామంలో కల్లు వ్యాపారం చేసేందుకు అనుమతులు లేవు. అక్కడ విక్రయించే వ్యాపారి ఎక్కడో తయారు చేసుకుని వచ్చి గ్రామంలో కల్లు విక్రయిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గత కొన్నేళ్లుగా అక్కడ కల్లు విక్రయిస్తున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం.

### పీరంపల్లి ఘటనలో ఒకరు మృతి...

రాఖీ పండుగ రోజు ఇళ్లకు వచ్చే చుట్టాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. సాయంత్రం సమయంలో సంతోషంతో ప్రజలు కల్లు తాగారు. రోజుమాదిరి కంటే ఎక్కువ కల్లు గ్రామంలోకి రాగా రోజూ కల్లు తాగే వారితో పాటు పండుగకు తమ ఇళ్లకు వచ్చిన అక్కా చెల్లెళ్లు, బంధువులు సైతం కల్లు తాగారు. పండుగ మరుసటి రోజు నుంచే ఒక్కొక్కరుగా ఆసుపత్రుల్లో చేరుతూ వచ్చారు. ఇప్పటి వరకు సుమారు 60 మంది వరకు ఆయా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతుండగా, వారిలో దుర్గయ్య(57) అనే వ్యక్తి మూడు రోజుల కిందట మృతి చెందాడు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న మరో నలుగురి కిడ్నీలపై ప్రభావం చూపినట్లుగా తెలుస్తోంది. మిగతా వారు ఇంకా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

### కల్తీకాదంటున్న ఎక్సైజ్ అధికారులు...

ఇదిలా ఉంటే, ల్యాబ్ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి నివేదికలు రాక ముందే కల్తీకల్లు కాదని ఎక్సైజ్ అధికారులు తేల్చేయడం చర్చనీయాంశంగా మారింది. అనుమతి లేకుండా కల్లు వ్యాపారం కొనసాగుతున్నదని, కల్లుకారణంగా ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోవడమే కాకుండా ఎంతో మంది ఆసుపత్రుల పాలయ్యారనేది పక్కన పెట్టేసి... సీజనల్ వ్యాధుల వల్లనే పీరంపల్లిలో పలువురు అస్వస్థతకు గురైనట్లుగా విలేకరుల సమావేశంలో అధికారులు ప్రకటించడం విమర్శలకు దారి తీస్తోంది. పీరంపల్లి గ్రామంలో ఐదు రోజులుగా వైద్య శిబిరం నిర్వహిస్తుండగా, గురువారం గ్రామంలో పర్యటించిన జిల్లా వైద్యాధికారి ముందు కల్తీకల్లు బారిన పడిన వారు కోలుకుంటున్నారని ప్రకటించి, ఆ తరువాత సీజనల్ వ్యాధులతో అని చెప్పడం కూడా ఎన్నో అనుమానాలకు తావిస్తోంది. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదనేది అంతుపట్టని పరిస్థితి నెలకొంది. పీరంపల్లిలో కల్లు తాగి పలువురు అస్వస్థతకు గురైన ఉదంతంలో సంబంధిత శాఖల అధికారుల తీరు పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### పర్యటించిన అధికారులు

ఇప్పటికే ఎంపీడీవో బృందం గ్రామంలో పర్యటించి నీటి పరీక్షలు చేసి గ్రామంలో తాగునీరు కలుషితం కాలేదని, తాగునీటి పరంగా ఏ సమస్య లేదని స్పష్టం చేసింది. ఒకవైపు గ్రామంలో ప్రజలు అస్వస్థతకు గురవడానికి నీటి సమస్య కారణం కాదని మండల పరిషత్ అధికారులు... మరో వైపు కల్తీ కల్లు కాదని ఎక్సైజ్ అధికారులు పేర్కొనడం గమనార్హం. నీరు కలుషితం కాకుండా, క ల్లు కల్తీ కాకుండా 60 మంది వరకు ఆసుపత్రుల పాలవడానికి దారితీసిన కారణాలపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించకపోవడం గమనార్హం.

# ఫార్మాసిటీ రద్దుపై చిత్తశుద్ధి కరువు

యాచారం ఆగస్టు 24: యాచారం, కందుకూరు మండలాల పరిధిలో ఏర్పాటు చేస్తామన్న ఫార్మాసిటీని ప్రభుత్వం వెంటనే రద్దుచేయాలని రైతులు కోరుతున్నారు. కాలుష్యరహిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటున్నారు. కందుకూరు మండలం బేగరికంచలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదంటున్నారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం ఫార్మాసిటీ రద్దుపై ఎందుకు ప్రకటన చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఫార్మాసిటీ రద్దయినట్టా? లేదా? అని మేడిపల్లి, నానక్‌నగర్, తాటిపర్తి, కుర్మిద్ద, పిల్లిపల్లి, గొల్లగూడ గ్రామాల రైతులు చర్చించుకుంటున్నారు. కాలుష్య రహిత కంపెనీలు ఏర్పాటుకు తాము సహకరిస్తామంటున్నారు. 4వేల ఎకరాల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ హబ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ఫార్మాసిటీని రద్దు చేసి 9ఏళ్లుగా నిషేధిత జాబితాలో ఉన్న భూములపై నిషేధాన్ని ఎత్తివేయాలని కోరుతున్నారు. కొత్తగా భూసేకరణ చేపట్టకుండా ముఖ్యమంత్రి టీఎసఐఐసీ అధికారులను ఆదేశించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. పార్మాసిటీకి యాచారం మండలంలో 4వేల ఎకరాల పట్టాభూములు, 4వేల ఎకరాల అస్సైన్డ్ భూములను సేకరించారు. నానక్‌నగర్ మేడిపల్లిల మధ్య మట్టి రోడ్డు వేశారు. ప్రభుత్వం వచ్చేందుకు 4నెలల ముందే రోడ్డు నిర్మాణ పనులు నిలిపేశారు. ఫార్మాసిటీ కోసం ఎక్కువ భూసేకరణ యాచారం మండలంలో చేశారు. 8వేల ఎకరాల భూములు తీసుకున్నారు. 4వేల ఎకరాల అస్సైన్డ్ భూమి తీసుకోవడంతో వందలాది మంది రైతులు గుంట భూమి లేకుండా పోయింది. భూములు పోయినా ప్రభుత్వం ఏదో ఒక ఉపాధి కల్పిస్తుందని భావించిన రైతుల ఆశలు వమ్మయ్యాయి. కందుకూరు మండలంలో కేవలం 3వేల ఎకరాలే సేకరించారు. అయితే పరిశ్రమలు, సంస్థలన్నీ అక్కడకే తరలిస్తున్నారని మండల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుర్మిద్ద. తాటిపర్తి, నానక్‌నగర్ గ్రామాల్లో కాలుష్యరహిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం 'నిమ్జ్' హోదా పొందిన ఫార్మాసిటీ రద్దు కాదని, ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడ ఫార్మాకంపెనీలుర్పాటవవుతాయని బీఆర్ఎస్ నాయకులు అంటున్నారు. మన్ముందు తమ పార్టీ ప్రభుత్వం వస్తే ఫార్మాసిటీ ఏర్పాటు ఖాయమని చెబుతున్నారు. ఫార్మాసిటీని రద్దుచేసే అధికారం రాష్ట్రానికి లేదని, ఇది కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో కంపెనీలు ఏర్పాటవుతాయని అంటున్నారు. ఇది అధికారులకు తెలుసని, మిగిలిన భూసేకరణ కూడా చేస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. పట్టాభూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలి. పట్టాభూములు అమ్ముకునేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. భూమి వివరాల్లో టీజీఐఐసీకి బదులు రైతుల పేర్లను నమోదు చేసేలా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించాలి. కొత్తగా భూసేకరణ చేపటొట్టుద్దు. ఫార్మాసిటీ కోసం గత ప్రభుత్వం పేదల భూములను తీసుకొని వీదిన పడేసింది. ఈ ప్రాంతంలో ఫార్మాసిటి రద్దు చేయాలి. ఫార్మాసిటి రద్దు చేసి కాలుష్యం లేని ఐటీ కంపెనీలతో పాటు స్కిల్ యునివర్సిటీ. హెల్త్ టూరిజం హబ్‌ల ఏర్పాటుకు తమకభ్యంతరంలేదు. నిషేదిత జాబితాలో ఉన్న పట్టాభూములపై రైతులకు అన్ని హక్కులు కల్పించాలి. కొత్తగా భూసేకరణ చేయకపోగా సెంటు భూమి లేని నిరుపేదలకు భూములు పంచి ఆదుకోవాలి.

## షాకింగ్ డెసిషన్ తీసుకున్న శిఖర్ ధావన్.. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు

టీమిండియా వెటరన్ ఓపెనర్ శిఖర్ ధావన్ కొంత కాలంగా అంతర్జాతీయ క్రికెట్‌లో కనిపించడమే మానేశాడు. కేవలం ఐపీఎల్‌లో మాత్రమే కనిపించి సందడి చేస్తున్నాడు. అయితే ఈ రోజు ఉదయం గబ్బర్ ఓ వీడియో విడుదల చేస్తూ తన సోషల్ మీడియా ద్వారా రిటైర్మెంట్ ప్రకటించాడు. అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు దేశవాళీ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు తెలిపాడు. 12 ఏళ్ల తన సుదీర్ఘ కెరీర్‌కు అండగా నిలిచిన భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ), ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్(డీడీసీఏ)లకు శిఖర్ ధావన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు.గత కొంతకాలంగా టీమిండియాకి దూరంగా ఉంటున్న 38 ఏళ్ల ధావన్ ఇంటర్నేషనల్ క్రికెట్‌కి దూరమవుతున్నప్పటికీ ఐపీఎల్‌లో కొనసాగుతానని పేర్కొన్నాడు. చివరిగా శిఖర్.. 2022, డిసెంబరులో బంగ్లాదేశ్‌తో జరిగిన వన్డేలో భారత్ తరఫున ఆడాడు.శిఖర్ ధావన్ సుదీర్ఘ కెరీర్‌లో ధావన్ 269 మ్యాచ్‌లాడి 24 సెంచరీలు, 44 అర్ధ సెంచరీలు నమోదు చేశాడు. మరీ ముఖ్యంగా వన్డేల్లో భారత బ్యాటింగ్ దిగ్గజాల్లో ఒకడిగా నిలుస్తూ అన్ని ఫార్మాట్లలో కలిపి 10,867 పరుగులు చేశాడు. అదే విధంగా 68 టీ 20లు ఆడిన శిఖర్ 1759 పరుగులు చేసాడు. 34 టెస్టులు ఆడి 2315 పరుగులు చేసిన శిఖర్ ఇక అన్ని రకాల క్రికెట్ ఫార్మాట్లకు గుడ్ బై చెప్పారు. టీమిండియా తరఫున 2010లో ఎంట్రీ ఇచ్చాడు. విశాఖపట్నం వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే మ్యాచులో బరిలోకి దిగాడు. ధావన్ తన కెరీర్‌లో ఎక్కువగా ఓపెనింగ్ స్థానంలోనే బరిలోకి దిగాడు. 2011లో వెస్టిండీస్‌తో జరిగిన టీ20తో పొట్టి ఫార్మాట్‌లో కూడా అరంగేట్రం చేశాడు. ఇక సుదీర్ఘ ఫార్మాట్‌లో 2013లో ఎంట్రీ ఇచ్చాడు. ధావన్ తన కెరీర్‌లో వన్డే, టెస్టు ఎంట్రీలు ఆస్ట్రేలియాతో మ్యాచులోనే ఇవ్వడం గమనార్హం. తన రిటైర్మెంట్ ప్రయాణంలో తనకు ఎంతో మంది.. సహాయం చేశారని%%వారి వల్ల ఈ స్థాయికి వచ్చానని శిఖర్ ధావన్ తెలిపారు. దేశం తరఫున ఆడినందుకు చాలా గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఇక తనకు భవిష్యత్ అవకాశాల పైన నమ్మకం లేకనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ధావన్ ఆడిన చివరి టీ20 ఇన్నింగ్స్‌ల్లో 52, 52, 46, 40 పరుగులు చేశాడు. కానీ టీమిండియా మేనేజ్‌మెంట్ స్లో స్ట్రైక్ రేట్‌ను చూపిస్తూ టీమ్ నుంచి తప్పించింది. ఐసీసీ టోర్నమెంట్లలో భారత్ తరఫున అత్యుత్తమ ఆటగాడిగా ధావన్ నిలిచాడు. 2015 ప్రపంచకప్‌లో ఎనిమిది మ్యాచ్‌ల్లో 51.5 సగటుతో 412 పరుగులు చేసి టీమిండియా తరఫున టాప్ స్కోరర్ గా నిలిచాడు.

# పదవుల కసరత్తు కొలిక్కి!

ఉమ్మడి సమావేశంతోపాటు.. పార్టీ పెద్దలు నలుగురూ.. రాష్ట్ర నాయకులు ముగ్గురితో విడివిడిగా కూడా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నట్లు సమాచారం విస్తృత చర్చలు జరిగినా తుది నిర్ణయానికి రాలేదని. తెలిసింది. పీసీసీ అధ్యక్షుడిగా క్రియాశీలకంగా ఉండే వ్యక్తిని నియమించాలన్న అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. అనంతరం రాత్రి మరోసారి కేసీ వేణుగోపాల్, ఖర్గేలతో ఈ ముగ్గురు నాయకులు వేర్వేరుగా భేటీ అయ్యారు. పీసీసీ అధ్యక్ష పదవి నిర్ణయాన్ని బట్టి. మంత్రివర్గ విస్తరణలో సామాజిక కూర్పు ఆధారపడి ఉంటుందని సమాచారం. రెండు మూడు రోజుల్లో పీసీసీ అధ్యక్షుడి ఎంపిక. వెంటనే మంత్రి పదవులకు పేర్లు ఖరారు కావొచ్చని తెలుస్తోంది. జులై నెలలోనే ఈ పదవుల కసరత్తు జరిగినా... అషాడమాసం కారణంగా ఆగింది. రాష్ట్రంలో గత ఏడాది డిసెంబరు 7న కొలువుదీరిన మంత్రివర్గంలో 12 మందికే పదవులివ్వగా.. మరో ఆరుగురికి చోటు కల్పించే అవకాశం ఉంది. ఆశావహుల నుంచి ఒత్తిడి. పెరుగుతున్న నేపథ్యంలో సామాజికవర్గాల మధ్య సమతౌల్యం పాటిస్తూ ఒకేసారి పీసీసీ అధ్యక్ష నియామకం, మంత్రివర్గ విస్తరణ పూర్తిచేయాలని పార్టీ అధిష్టానం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఎస్సీ, బీసీలకే ప్రాధాన్యం

# గంజాయిపై ఉక్కుపాదం

స్టేషన్‌కు వచ్చే బాధితులతో మంచిగా మాట్లాడాలని, వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. దొంగతనాలు చేసే వారిపై నిఘా ఉంచాలని, ఈ తరహా నేరాలకు పాల్పడేవారి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. రాత్రి గస్తీని ముమ్మరం చేసి అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకోవాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలు, నేరాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్ విధానాన్ని అమలు చేయాలన్నారు. మహిళలపై నేరాలు జరగకుండా, వారి సంరక్షణ కోసం సచివాలయాల్లో పనిచేసే మహిళా పోలీసుల నుంచి కొంతమేర సమాచారం రాబట్టాలన్నారు. జిల్లాలో సైబర్ నేరాలు అధికంగా నమోదవుతున్నాయని, వీటి బారిన పడకుండా ప్రజలకు కనీస అవగాహన కల్పించేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు. ఇప్పటికే ఆయా పోలీస్ స్టేషన్లలో నమోదైన సెర్ నేరాలకు సంబంధించిన కేసులను త్వరగా పరిష్కరించాలన్నారు. ఇందుకోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేస్తున్నామని, అవసరమైన మేరకు ఫారిన్‌సిక్స్ టూల్స్‌ను కొనుగోలు చేస్తామన్నారు. ఈ టూల్స్‌ను వినియోగించే అంశంపై అధికారులకు త్వరలో శిక్షణ ఇస్తామని ఎస్పీ తెలిపారు. సబ్ డివిజన్ స్థాయిలో ఒక కమిటీని ఏర్పాటు చేసి సైబర్ నేరాల అదుపునకు, కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరగాలి వచ్చే నెలలో వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా జరగాలని, విగ్రహాల ఏర్పాటుపై కమిటీ సభ్యులతో మాట్లాడి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని ఎస్పీ పోలీసు అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాపార సముదాయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. నిఘా పటిష్టంగా ఉంటే, దొంగ తనాలకు పాల్పడేవారిని త్వరగా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి వాహనాల వేగ నియంత్రణకు స్టాప్ బోర్డులు, హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడి ఈ అంశంపై అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లావ్యాప్తంగా కోడిపందేలు, పేకాట శిబిరాలపై నిఘా ఉంచడంతో పాటు క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహించే బుకీలను గుర్తించి అదుపులోకి తీసుకోవాలని ఎస్పీ సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి కదలికలపైనా నిరంతర నిఘా ఉండాలని పేర్కొన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేస్తున్న వారిని గుర్తించి అదుపులోకి తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏఆర్ ఏఎస్పీ ఎస్‌వీడీ ప్రసాద్, డీఎస్పీలు అబ్దుల్‌సుబాన్, పి.మురళీధర్, సీహెచ్ శ్రీనివాసరావు, ఎస్‌బీ సీఐ రంగనాథ్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# వచ్చేస్తున్నది.. దేశపు తొలి వందేభారత్ స్లీపర్ పట్టాలెక్కేది

వందేభారత్ సిరీస్‌లో రైళ్లు ఇప్పటికే సూపర్ సక్సెస్ అయ్యాయి. ఈ క్రమంలోనూ మూడో విడతలో స్లీపర్ కోచ్‌లతో కూడిన రైలు పట్టాలెక్కేందుకు సర్వం సిద్ధమైంది. 2019లో తొలిసారి వందేభారత్ చైర్ కార్ ట్రైన్‌ను ప్రారంభించారు. అనంతరం గుజరాత్‌లో వందే మెట్రో కూడా సిద్ధమవుతున్నది. ఈ క్రమంలో ఇప్పుడు స్లీపర్ కోచ్‌లపై రైల్వే శాఖ దృష్టిసారించింది. కోచ్‌లను భారత్ ఎర్త్‌మూవర్స్ లిమిటెడ్ (బీఈఎంఎల్) బెంగళూరు ప్లాంటులో తయారు చేస్తున్నారు. తొలి రైలు అక్కడి నుంచి సెప్టెంబర్ 20 నాటికి డిస్పాచ్ అవుతుందని భావిస్తున్నట్టు ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ చెన్నై జనరల్ మేనేజర్ యూ సుబ్బారావు మనీకంట్రోల్‌కు చెప్పారు. ప్రస్తుతం ఇంటిగ్రేషన్ వర్క్‌ను బీఈఎంఎల్ చేస్తున్నది. కోచ్‌లు ఐసీఎఫ్‌కు రాగానే రేక్ ఫార్మేషన్, తుది పరీక్షలు, కమిషనింగ్ వంటివాటిపై దృష్టిపెడతామని సుబ్బారావు తెలిపారు. అందుకు ఎంతలేదన్నా 15 నుంచి 20 రోజులు పడుతుందని చెప్పారు. తదుపరి మెయిన్‌లైన్‌లో పరీక్ష ఉంటుందని తెలిపారు. ఇందులో ఆసిలేషన్ ట్రయల్స్‌కు నెల లేదా రెండు నెలలు పట్టవచ్చని చెప్పారు. ఈ పరీక్షను లక్నోకు చెందిన రైల్వే డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ పర్యవేక్షణలో నిర్వహిస్తామన్నారు. హైస్పీడ్ టెస్టింగ్ కోసం వాయవ్య రైల్వే జోన్‌లో ట్రయల్ రన్స్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. యూరప్‌లో నైట్‌జెట్ స్లీపర్ ట్రైన్స్ తరహాలో వందేభారత్ స్లీపర్ రైళ్లలో ప్రపంచ స్థాయి ప్రయాణ అనుభవాలను భారత రైల్వే అందించనున్నది. 'రాత్రిపూట రైళ్లలో లైట్లన్నీ ఆర్పివేసిన తర్వాత ప్రయాణికులు వాష్‌రూమ్‌కు వెళ్లాల్సి వస్తే.. ఇబ్బంది లేకుండా ఫ్లోర్‌పై ఎల్‌ఈడీ బల్బులు ఉంటాయి. రైలు అటెండెంట్స్‌కు కూడా ప్రత్యేకంగా బెర్తులు ఉంటాయి' అని తెలుస్తున్నది. పదహారు వందేభారత్ స్లీపర్ ట్రైన్ సెట్లలోని పది డిజైన్, తయారీకి 2023, మే నెలలో చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ బీఈఎంఎల్‌కు ఆర్డర్ ఇచ్చింది. వీటి గరిష్ఠ ఆపరేషనల్ వేగం గంటకు 160 కిలోమీటర్లు. 'ఇది మొట్టమొదటి వందేభారత్ స్లీపర్ ట్రైన్. దీనికి ఇంకొంత సమయం పడుతుంది. యూరోపియన్ ప్రమాణాలకు అనుగుణంగా దీనిని తయారు చేస్తున్నాం. అన్ని రకాల పరీక్షలు, ట్రయల్ రన్స్ పూర్తి చేసుకుని 2024 డిసెంబర్‌కల్లా ఇది ప్రయాణికులకు అందుబాటులోకి వస్తుంది' అని యూ సుబ్బారావు తెలిపారు. 16 కోచ్‌లు ఉండే వందేభారత్ స్లీపర్ ట్రైన్‌లో 823 బెర్తులు ఉంటాయి. వీటిలోనే 11 3ఏసీ కోచ్‌లు (611 బెర్తులు), 2ఏసీ కోచ్‌లు నాలుగు (188 బెర్తులు), ఒక 1ఏసీ కోచ్ (24 బెర్తులు) ఉంటాయి. ప్రతి స్లీపర్ బెర్తుకు రీడింగ్ లైట్స్, చార్జింగ్ సాకెట్లు, మొబైల్, మ్యాగజైన్ హోల్డర్, స్నాక్ టేబుల్ ఉంటాయి. కవచ్ రక్షణ వ్యవస్థను కూడా ఈ ట్రైన్ కలిగి ఉంటుంది.

# క్రీడాకారిణికి మంత్రి నారా లోకేశ్ ఆర్థికసాయం

రాష్ట్రానికి చెందిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సాదియా అల్మాస్‌కు ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆర్థిక సాయం చేశారు. ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరిట సాదియకు లోకేశ్ రూ.3లక్షల సాయం అందించారు. టీడీపీ నేతలు ఈ చెక్‌ను అందించారు. ఈ సందర్భంగా లోకేశ్‌కు సాదియా కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. సాదియా గతంలో ఏషియన్ యూనివర్సిటీ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో స్వర్ణం సాధించింది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794